# పునరావాస కార్యాచరణ ప్రణాళిక – 10 ప్రాధాన్యత రోడ్లు

అమరావతి రాజధాని నగరంలోని ఎంపికచేసిన ప్రాంతాలలో నగరసేవలు అందించే పనులు చేపట్టడం, నగరపాలనా సంస్థల సామర్ధ్యం పెంచడం లక్ష్యంగా ప్రపంచబ్యాంకు ఆర్థిక సహకారంతో అమరావతి సస్టైనబుల్ రాజధాని నగర అభివృద్ధి ప్రాజెక్టు (ఎ.ఎస్.సి.సి.డి.పి) పనిచేస్తోంది.

ఈ ఆర్.ఎ.పి క్రింద 10 రోడ్ల నిర్మాణానికి అవసరమైన భూమిని మూడు మార్గాలద్వారా సమకూర్చుకోవడం జరుగుతోంది. అవి 1. భూ సమీకరణ పథకం (ల్యాండ్ పూలింగ్ స్కీము) 2. భూ సేకరణ చట్టం (ఎల్.ఎ.ఆర్.ఆర్. చట్టం - 2013) 3. సంప్రదింపుల నిర్ధారణ విధానం (నెగోషియేటెడ్ సెటిల్మెంటు పాలసి).

ఈ పునరావాస కార్యాచరణ ప్రణాళిక 90కి.మీ. పొడవైన 10 ప్రాధాన్యత రోడ్ల నిర్మాణానికి ఉద్దేశించబడినది. ఇందుకు 1131 ఎకరాల భూమి అవసరమవుతుంది.

ఇందులో ల్యాండ్ పూలింగ్ స్కీముద్వారా ఇప్పటికే 992 ఎకరాలు భూమిని సమీకరించడం జరిగింది. 43.54 ఎకరాల భూమిని భూసేకరణ చట్టం ద్వారా గ్రామకంఠములలోని 29.3 ఎకరాల భూమిని సంప్రదింపులు నిర్ధారణ విధానం ద్వారా సమకూర్చుకోవాల్సివుంది. మిగిలినవి 66.8 ఎకరాలు ప్రభుత్వభూములు.

భూసమీకరణ పథకం (ల్యాండ్ పూలింగ్ స్కీము) స్వచ్ఛందంగా రైతులు తమ భూమిని ప్రభుత్వానికి అందించే పథకం. ఈ పథకం క్రింద ఇచ్చే పరిహారం, ఇతర ప్రయోజనాలు ప్రపంచ బ్యాంకు నిబంధనలకు అనుగుణంగానే ఉండడం మూలంగా ఈ భూముల్ని 10 రోడ్ల నిర్మాణంలో వినియోగించుటకు ప్రత్యేక అభ్యంతరాలు ఉండవు. కేవలం భూసేకరణ చట్టం (ఎల్.ఎ.ఆర్.ఆర్.) సంప్రదింపుల నిర్ధారణ విధానం (నెగోషియేటెడ్ సెటిల్మెంటు పాలసి) ద్వారా సేకరించే భూములకు సంబంధించి ప్రభావ అంచనాలు, వాటి పరిష్కార చర్యలు ఈ ఆర్.ఎ.పి పరిధిలోకి వస్తాయి.

భూసేకరణ చట్టం, సంప్రదింపుల నిర్ధారణ విధానంల ద్వారా 10 రోడ్ల నిర్మాణానికి సేకరించవలసిన భూమి 374 మంది భూయజమానుల పై ప్రభావం చూపుతుంది. వీరిలో 227 కుటుంబాలను వారి ప్రాంతాలనుంచి వేరొక చోటికి తరలించవలసివస్తుంది. భూసేకరణ చట్టం ద్వారా సేకరించవలసిన భూమికి ఇచ్చే పరిహారం భూసేకరణ చట్టం 2013 నిబంధనలకుఅనుగుణంగా ఉంటుంది. వీటిలో కోల్పోయే నిర్మాణాలకు పరిహారం ఈ పద్ధతిలో లభించదు. అదే సంప్రదింపుల నిర్ధారణ విధానంలో ఐతే కోల్పోయే భూమికి అంతే పరిమాణంలో సమాన వైశాల్యంలో వేరొకచోటభూమి ఇవ్వడంతోపాటు రూ.2.75 లక్షలు

నిర్మాణ గ్రాంటు కూడా ఇవ్వడం జరుగుతుంది. దీనికి అదనంగా 2013 భూసేకరణ చట్టం ప్రకారం ఇచ్చే ట్రాన్సిషనల్ సపోర్ట్ కూడా ఇవ్వడం జరుగుతుంది.

నివాసంగా, జీవనాధారంగా ప్రభుత్వభూముల్ని వినియోగిస్తున్నవారందరికి ప్రభుత్వం తరఫున సహకారం అందించడం జరుగుతుంది. ప్రభుత్వభూములపై ఆధారపడిన పట్టా కలిగినవారందరికి భూసేకరణ చట్టం ప్రాథమిక నోటిఫికేషన్ ప్రకటించిననాటి నుండి, పట్టాలు లేనివారికి జనాభాలెక్కల తేదీ నాటి నుండి కటాఫ్ తేదీని వర్తింపచేయడం జరుగుతుంది.

సామాజిక-ఆర్థిక సర్వేలు, నిర్ధారిత బృందసంప్రదింపులు వంటివి చేపట్టడం జరిగింది. ఈ అధ్యయనంలో కీలక అంశాలు ఈ విధంగా ఉన్నాయి: వేరొకచోటికి తరలించవలసిన 227 కుటుంబాల్లో మూడవ వంతు కుటుంబాలు మహిళలచే నడుపబడుతున్నాయి, సగంమంది నిరక్షరాస్యులు, మూడోవంతుమంది వ్యవసాయ కూలీలు, ఐదో వంతుమంది రైతులు, 96 శాతం మంది స్వంత ఇళ్ళు కలిగివున్నారు. వీరిలో మూడవ వంతుమంది పక్కా ఇళ్ళు కలిగిఉన్నారని గుర్తించడం జరిగింది. ఈ ప్రజల సగటు నెలసరి ఆదాయం రూ.58000/-.

వ్యవసాయ కూలీల సామాజిక ఆర్థిక ముఖచిత్రంలోని ప్రధాన అంశాలుగా పేర్కొనదగ్గ అంశాలు: సగటు నెల ఆదాయం  రూ.8,476/-. వీరిలో ఎక్కువశాతం (73%) వ్యవసాయ కూలీలు వీరిలో సగంకంటే తక్కువమంది (45%) పక్కా గృహాలలో నివసిస్తారు. వీరిలో ఎక్కువమంది (90%) విద్యుత్ సౌకర్యం, ప్రత్యేక మరుగుదొడ్లు, కలిగి వుండి వంట గ్యాస్ సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారు. అయినప్పటికీ వీరిలో మూడింట రెండొంతులమందికే నీటి సరఫరా పైపులద్వారా జరుగుతోంది. భూసేకరణ విధానం అవలంబించదలచినవారు రాజధాని నగర అభివృద్ధిని వ్యతిరేకిస్తున్నందున ఈ సామాజిక ఆర్థిక సర్వేలో పాల్గొనేందుకు ఇష్టపడలేదు.

10 గ్రామాల్లో 16 ప్రత్యేకంగా దృష్టిసారించిన బృందాల చర్చలు నిర్వహించడం జరిగింది. అందులో 2 చర్చలు పూర్తిగా మహిళలతో నిర్వహిమ్చాబడినవి. భూమిలేని పించనుదార్లతో 4 బృందాలు, భూసేకరణవల్ల ప్రభావితమైన వారితో 8 బృందాలు, ప్రభుత్వభూములపై ఆధారపడిన వారితో 2 బృందాలు, చిన్న సన్నకారు రైతులతో 3 బృందాలు, ఎస్.సి / ఎస్.టి వర్గాలకు చెందిన మహిళలతో 1 బృందం, మొత్తంగా వివిధప్రాంతాలకు సంబంధించిన ౩౦౦ మంది ఈ సమావేశాల్లో పాల్గొన్నారు.

తొలిదశ సంప్రదింపులలో డ్రాఫ్ట్ ఆర్.ఏ.పి, ఆర్.పి.ఎఫ్ ల తయారీకి ముందుండే నిబంధనలను, ప్రాజెక్టు వివరాలను వివరించడం జరిగింది. రెండో దశ సంప్రదింపులలో పునరావాస కార్యాచరణ ప్రణాళిక నమూనా అంశాలను విస్తృతంగా చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలు పలు అంశాలను లేవనెత్తారు.

తమకు ఇచ్చే నష్టపరిహారం, సహాయం వివరాలు, నిర్మాణాలకు ఇచ్చే పరిహారం సరిపడినంతగా లేకపోవటం, పథకం అమలు షెడ్యూలు వివరాలు, నిర్మాణాల విలువ నిర్ధారించడంలో వినియోగించిన రేట్లు, కొత్తగా ఇల్లుకట్టుకునేందుకు సమయం ఇవ్వటం, పించను సొమ్ము పెంపుదల, తిరిగి ఇచ్చే ప్లాట్ల పై సందేహాలు, రోడ్డు వెడల్పు తగ్గింపుపై వున్న అవకాశాలు, ప్రభుత్వ భూముల్లో గృహనిర్మాణ ప్రభావం, మహిళలు, వృద్ధులకు నైపుణ్యాభివృద్ధి పథకాలు, వారికోసం ప్రత్యేక పథకాలు, ఫీజు తిరిగి చెల్లింపు పథకం, హెల్త్ కార్డులు, గృహనిర్మాణం వంటి అంశాలను ప్రజలు ఈ చర్చల సందర్భంగా లేవనెత్తారు.

సంస్థాగతమైన, అమలుకు సంబంధించిన ఏర్పాట్లను, భూసేకరణ, సామాజిక అభివృద్ధిపనులకు కేటాయించాల్సిన వివిధ ముఖ్య అధికారుల విధులు, బాధ్యతలు, జిల్లా యంత్రాంగంతో సమన్వయపరిచే అధికార్ల వివరాలు, ఈ ఆర్.ఎ.పి.లో పొందుపరచడం జరిగింది.

జిల్లా యంత్రాంగం భూసేకరణ, పునరావాస అంశాలను నిర్వహిస్తే, ఆర్.పి.ఎఫ్. నిబంధనలమేర చెల్లింపులకు, భూసేకరణ చెల్లింపులకు మధ్య వ్యత్యాసాన్ని, అదనపు జీవనోపాధుల సహకారం, నిరుపేద ప్రజలకు సహకారం, నిర్మాణ పనులలో సమన్వయం, పరిహారం-పునరావాసం చెల్లింపులకు ధృవీకరణ, బడ్జెట్, ఈ ఆర్.ఎ.పి. లో పొందుపరచడం జరిగింది. సంప్రదింపులవల్ల చేకూరే ఫలితాలను దృష్టిలో ఉంచుకుని ఈ ఆర్.ఎ.పి. ని రూపొందించడం జరిగింది. లాండ్ పూలింగ్ స్కీం పై స్వతంత్ర మూల్యాంకనంలో ఇచ్చిన అంశాలను, డ్రాఫ్టు ఆర్.ఎ.పి. పై కనుగొన్న అంశాలను దృష్టిలో ఉంచుకొని ఈ ఆర్.ఎ.పి. ని రూపొందించడం జరిగింది.

ఈ అంశాలపై ఆగస్టు చివరివారంలో ప్రజలతో నిర్వహించే చర్చల సందర్భంగా ఆర్.ఎ.పి.ను రూపొందించేందుకు ముందుగా వెల్లడించడం జరుగుతుంది.